# Third Round of Foreign Office Consultations between India and El Salvador

September 18, 2021

# భారత్ మరియు ఎల్ సాల్వడార్ మధ్య మూడో విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

సెప్టెంబర్ 18, 2021

1. భారత్ మరియు ఎల్ సాల్వడార్ మధ్య మూడో విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు (ఎఫ్ఓసీ) 2021 సెప్టెంబర్ 17న జరిగాయి. భారతీయ పక్షానికి సెక్రటరీ (తూర్పు) Ms. రివా గంగూలీ దాస్ నేతృత్వం వహించగా, ఎల్ సాల్వడార్ పక్షానికి విదేశీ వ్యవహారాలు, సమగ్రత మరియు ఆర్థిక ప్రోత్సాహక ఉప మంత్రి గౌరవనీయ అంబాసిడర్ Ms. అడ్రియానా మారియా మిరా సారథ్యం వహించారు.

2. ఈ ఎఫ్ఓసీ సందర్భంగా, ఇరు దేశాల మధ్య నెలకొన్న సుహృద్భావ మరియు స్నేహపూర్వక సంబంధాలను ఇరు పక్షాలు గుర్తించాయి అలాగే వైద్యం, వాణిజ్యం మరియు పెట్టుబడులు, పర్యాటకం, వ్యవసాయం, ఇంధనం, రవాణా, విమానయానం మరియు మౌలిక సదుపాయాలు, సాంస్కృతిక, దౌత్య మరియు అభివృద్ధి భాగస్వామ్యంతో సహా అన్ని రంగాల్లో మొత్తం ద్వైపాక్షిక సంబంధాలను సమగ్రంగా సమీక్షించాయి. ప్రజా దౌత్యానికి సంబంధించిన రంగంలో అత్యుత్తమ విధానాలను ఇచ్చిపుచ్చుకోవడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి.

3. ఐక్యరాజ్యసమితిలో సహకారంతో సహా పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై కూడా ఇరు పక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయి, అలాగే బహుళపక్ష వేదికల్లో సన్నిహితంగా పనిచేసేందుకు సమ్మతించాయి.

4. భారతీయ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన సుష్మా స్వరాజ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ సర్వీస్ (ఎస్ఎస్ఐఎఫ్ఎస్) అలాగే ఎల్ సాల్వడార్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన స్పెషలైజ్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ ఫర్ డిప్లమాటిక్ ట్రైనింగ్ (ఐఈఈఎస్ఎఫ్ఓఆర్డీ) మధ్య ఈ ఎఫ్ఓసీ సందర్భంగా ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కూడా కుదిరింది.

5. ఈ చర్చలు స్నేహపూర్వక మరియు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి. తమ ద్వైపాక్షిక సంబంధాలను విస్తరించేందుకు అలాగే మరింత బలోపేతం చేసుకోవడానికి సన్నిహితంగా కలిసి పనిచేసేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 18, 2021**

**DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.**